## :: "శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం"

## శ్రీ అన్నమాచార్య సంకీర్తన :: (29.07.2021)

## గానం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్

**01.** పల్లవి : శరణాగత వజ్రఁ పంజరుడీతఁడు । చక్రధరుఁ డసుర సంహారుఁడు ॥
శరణాగత వజ్రఁ పంజరుడీతఁడు । చక్రధరుఁ డసుర సంహారుఁడు ॥

॥ శరణాగత ॥

**02.** అనుపల్లవి : వెరవుతోడఁ తను శరణను వారి । వెనుబల మీతఁడే రక్షకుఁడు ॥
వెరవుతోడఁ తను శరణను వారి । వెనుబల మీతఁడే రక్షకుఁడు ॥

॥ శరణాగత ॥

**03.** చరణం : హరి నామోచ్చారణఁ తెగనికర్మ మవల వేరొకటున్నదా ।
అరసి యెందు నమ్మిక చాలక ప్రాయశ్చిత్తంబులు చెప్పుదురు ।
ధర నెరఁగనివారేమనినాఁ తామసుల గొడవ యేమిటికి ।
హరిహరి యంటే దురితము లణఁగెను అతఁడే మాకిఁక రక్షకుఁడు ॥

॥ శరణాగత ॥

**04.** చరణం : శ్రీపతి దిక్కై కావఁగ మరియుఁను జేరని సంపద లిఁకనేవి ।
చాపల బుద్ధుల అది నమ్మక విచ్చలవిడి నోములు చెప్పుదురు ।
తీపులు పుట్టించి యెవ్వ రేమనినఁ తెలిపి వాదడువ నేమిటికి ।
శ్రీపతిఁ గొలిచితె చేరె సంపదలు జిగినితఁడే మా రక్షకుఁడు ॥

॥ శరణాగత ॥

**05.** చరణం : అంతరాత్మ శ్రీ వేంకటేశ్వరుఁడు అన్యము భజింపఁ జో టేది ।
ఇంతట నమ్మక దేవతాంతరము లేఁటేఁటివో మరి చెప్పుదురు ।
యెంతలేదు ప్రాకృతజనముల భ్రమ యెవ్వరిఁ గాదన నేమిటికి ।
ఇంతకు శ్రీ వేంకటేశుదాసులము ~~ఈ~~తఁడే మాకిఁక రక్షకుఁడు ॥

॥ శరణాగత ॥

\- - -